# కనిపించని దృశ్యం

రాకేష్‌కి ఫొటోగ్రఫీమీద మహామోజు అది అల్లాటప్పామోజు ఎంత మాత్రమూ కాదు అది ఎలాంటిదంటే ఎమ్ ఎల్ ఎ కి మంత్రి పదవి మీద ఎంత మోజో రాకేష్‌కి ఫొటోగ్రఫీమీద కూడా అంతే మోజు

అసలు అతనిలో ఆ అభిరుచి ఇంటర్ మీడియెట్ చదివే రోజుల్లో కలిగింది



అంతే. వెంటనే తండ్రి నడిగి ఒక ఫస్ట్ క్లాసైన కెమెరా కొనేశాడు కనపడ్డ వాళ్లనల్లా ఫొటో తీస్తే వాళ్ళు బడితె పూజచేసే అవకాశముంది కదా. అందుకే అతన్లో పొంగి పొరలే ఉత్సాహాన్ని ఆవేశాన్ని కాస్త తగ్గించుకున్నాడు ఇంట్లో కొన్ని మాత్రం చుట్టాల్ని. కాలేజీ కెళ్తే స్నేహితుల్ని ఫొటోలు తీసేసి వాళ్లని ముప్పుతిప్పలు పెట్టేవాడు ఫొటోలు తీస్తే ముప్పుతిప్పలేమిటబ్బా' అని మీరు ఆశ్చర్యపోవచ్చు కాని ఆ తీసిన ఫొటోలు సరిగ్గా ఉంటే ఎవడికి నష్టం? లేని అవకరం ఉన్నట్టుగా చూపించగల నేర్పు అతనికే ఉంది ఇంక ముప్పు తిప్పలు కాక మరేమిటి చెప్పండి అఫ్ కోర్స్ డిగ్రీలో కొచ్చాక ఈ నేర్పు కొంచెం తగ్గిందిలెండి

మామూలప్పుడే కెమెరా వెంటేస్కుని స్టైల్‌గా తిరిగేవాడు. అలాంటిది వాళ్ల కాలేజీ వాళ్ళు టూర్స్ ఏవైనా కండక్ట్ చేస్తే ఇంక ప్రత్యేకంగా వేరే చెప్పక్కర్లేదు

కెమెరాతో పాటు ఉత్సాహంగా ముందు కురుకుతాడు బొంబే, బెంగుళూర్, మద్రాస్ వగైరా ఊళ్ళకి వెళ్ళినప్పుడు రాకేష్ తీసిన ఫొటోలకు అంతేలేదు

చేసిన ఖర్చులకి లెక్కేలేదు

నెహ్రూ జూలాజికల్ పార్క్ కెళ్ళినప్పుడు వద్దన్నా చాటుమాటుగా ఫొటోలు తియ్యనే తీశాడు

ఒకసారి హిప్పో పొట్టమస్‌ని ఫొటో తియ్యటానికి ప్రయత్నిస్తుంటే రాకేష్ ఫ్రెండ్ సుధీర్ గట్టిగా కేకలేశాడు

'ఎంట్రా ఫూల్ ఒరిజినల్ చూడవలె కానీ హిప్పో పొట్టమస్‌లా కన్పిస్తుందా ఏంటి అది పెట్టిన పోజ్‌కి నీకు ఫొటోలు తీయాలనే ఆవేశమే తప్ప ఆలోచన తక్కువ ' అని అరిచాడు

'అయామ్ సారీ' అంటూ అప్పుడు సైడ్ కెళ్ళి మంచి యాంగిల్ చూసి ఫొటో తీశాడు

ఆ స్టేజస్ అన్నీ ఇప్పుడు దాటి పొయ్యాయనుకోండి

కాకపోతే ఏంటంటే అధిక జనాభాను చూస్తే మాత్రం కంగారు పడిపోయే వీక్‌నెస్ అతన్లో ఉంది

అప్పుడేం చేస్తాడో అతనికి అర్థం కాదు అంతే ఫొటోగ్రఫీ సాగిస్తూనే డిగ్రీ పరీక్షలు రాసేశాడు రాకేష్ రాకేష్ సుధీర్ లిద్దరూ ఫస్టు క్లాసులో

ఇసుకపల్లి సుజాత

పాసయ్యారు ఫస్టు క్లాస్‌లో పాసవటమే కాదు సుధీర్‌కి గోల్డ్ మెడల్ కూడా వచ్చింది

స్నేహితులిద్దరి సంతోషానికి అవధుల్లేకుండా పోయాయి - హోటళ్లని, సినిమాలని షికార్లని ఊరంతా తెగ తిరిగేశారు కాన్వకేషన్ రోజు రానే వచ్చింది

డిగ్రీ కాబట్టి ఖనీ కాన్వకేషన్ కాలేజిలో నే అరేంజ్ చేశారు గోల్డ్ మెడల్ ఇచ్చేటప్పుడు తనే ఫొటో తీస్తానని చెప్పి ఎంతో కష్టపడి సుదీర్‌ని ఒప్పించాడు రాకేష

సరే కానీ అప్పటి హిప్పో పొట్టమస్‌లా తీస్తావా ఏంటి? అని నవ్వాడు సుదీర్

'చ అదేంట్రా అలా అంటావు అని చిరు కోపం నటించాడు రాకేష్

అది కాదురా నాకు జీవితంలో అత్యంత విలువైన, సంతోషమైన సన్నివేశ మిది అందుకే దాన్ని ఫొటో లో బిగించి కలకాలం చూస్కుంటూ ఉండాలనేదే నా కోరిక నేను ఊర్కెనే అన్నాను, అదేం మనసులో పెట్టుకోకు కంగారు తగ్గించుకుని బయపడకుండా ఫొటో తియ్యి తెల్సిందా అంటూ రాకేష్ బుజం తట్టాడు సుదీర్

ఫంక్షన్ అంతా రెడీ అయింది

కాలేజీ మొత్తంలో సుదీర్ కొక్కడికే గోల్డ్ మెడల్ వచ్చింది కాబట్టి ముందు అదిచ్చే ఏర్పాటే చేశారు

మైక్‌లో సుదీర్ పేరు చదవగానే పెద్ద పెట్టున హర్ష ద్వానాలు మార్మోగుతుంతగా గర్వంగా రివిగా స్టేజి ఎక్కి చిప్ గెస్ట్ చేతిలోంచి డిగ్రీ సర్టిపికెట్‌తో పాటు గోల్డ్ మెడల్ అందుకున్నాడు సుదీర్ కాలేజీ పోటో గ్రాపర్ లేట్‌గా వచ్చి ఇంకా కెమేరాను సద్దుకుంటున్నాడు ముందే పర్మిషన్ తీస్కుని కెమెరాతో సహా స్టేజిపై నిలబడ్డ రాకేష్ సుదీర్ గోల్డ్ మెడల్ అందు కుంటుండగా యాంగిల్ అడ్జెస్ట్ చేస్కుని సరిగ్గా టైమ్‌కి క్లిక్ మనిపించాడు

ఆ ఫ్లాష్ చూడగానే సుధీర్ కళ్ళు ఆనందంతో మెరిశాయి రాకేష్‌కి మొహమంతా చెమటలు పట్టేశాయి

తన పోటో చూస్కోవాలన్న ఆతృతతో, ఆనందంతో రెండ్రోజులయ్యాక సుధీర్ పరిగెత్తుకుంటూ రాకేష్ దగ్గరికెళ్ళి 'ఏదిరా ఫోటో, ఏదీ చూపించవూ నువ్వే వచ్చి చూపిస్తావనుకున్నాను కానీ నువ్వెంతకీ రాకపోతే నేనే వచ్చేశాను ఏదీ ఆ ఫోటో ఇలా ఇవ్వూ అంటూ రాకేష్ చేతిలో ఉన్న చిన్న కవర్‌ని లాక్కుని తెరిచి చూశాడు

సుధీర్‌కి ఏమీ అర్థం కాలేదు

'నా పోటో ఇమ్మంటే నా చేతిలో ఇదేంటో పెట్టావేంటి?' ప్రశ్నించాడు అయోమయంగా సుధీర్

సారీ సుధీర్ అయామ్ ఎక్స్ట్రీమ్‌లీ సారీ అంత మంది జనాన్ని చూసేసరికి ఆ కంగారులో హడావిడిలో కొత్త నంబర్ మార్చకుండానే క్లిక్ మనిపించాను అందుకే ఫ్లాష్ అయితే వెలిగింది గానీ నీ ఫోటో మాత్రం రాలేదురా' అన్నాడు రాకేష్ నెమ్మదిగా తలవంచుకుని

ఆ మాట విన్న సుధీర్‌కి మతి పోయింది

విద్యుద్ఘాతం తగిలిన వాడిలా అయి పొయ్యాడు సుధీర్

కాస్సేపటికి తేరుకొని –

సారీ అని ఎంత తేలిగ్గా అన గలిగావురా నే నెంతో శ్రమించి కష్ట సాధ్యమైన గోల్డ్ మెడల్‌ని తెప్పించుకో గలిగాను కానీ ఆఫ్టరాల్ నీ చేత ఒక్క ఫోటో తీయించుకో లేక పోయాన్రా చవటా నిన్ను నమ్ముకోవటమే నేను చేసిన పెద్ద పొరపాటు అందుకు నిన్ను ఏమన్నా ఏం లాభంలేదు యువతరానికి ఆవేశమే తప్ప ఆలోచన తక్కువ అన్న మాటను నీలాంటి వాళ్లే నిజం చేస్తున్నారు అంటూ మళ్ళీ రాకేష్ మొహం చూడకుండా చర చరా గేట్‌దాటి వెళ్ళి పొయ్యాడు సుధీర్ □

# ఇవేమన పద్యాలు




తన్నుజూచి యొరులు తగ మెచ్చవలెనని
సొమ్ము లెలమిబెట్టు నెమ్మితోడ
నొరుల కొఱకు తానె యుబ్బుచు నుండును
తన్ను తెలియలేదు ధరణి వేమ.